సాక్షి
పశ్చిమగోదావరి

గురువారం । 26 । అక్టోబర్ । 2023



మావుళ్లమ్మకు పూజలు

భీమవరం (ప్రకాశంచౌక్): మావుళ్లమ్మను ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ శ్రీధర్ రెడ్డి దంపతులు దర్శించుకున్నారు. వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.



ఆరోగ్య సురక్షకు.. 'ప్రత్యేక'ం

ప్రతి పల్లెలో, వార్డులో ప్రభుత్వం ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. ప్రత్యేక వైద్య నిపుణులతో మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారు. 8లో ▸



రూ.1.11 లక్షల విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు భీమడోలు మండలం పోలసానిపల్లికి చెందిన బీఎస్ మార్ట్ యాజమాన్యం బుధవారం రూ.1,11,111 విరాళంగా అందజేసింది.

న్యూస్‌రీల్

దివ్యాంగులకు అండగా



దివ్యాంగులకు ట్రై మోటారుసైకిళ్లు అందిస్తున్న మంత్రి కారుమూరి, కలెక్టర్ ప్రశాంతి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దివ్యాంగులకు అండగా ఉన్నారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మునిసిపల్ కార్యాలయ ఆవరణలో బుధవారం తణుకు నియోజకవర్గానికి చెందిన 10 మంది దివ్యాంగులకు మూడు చక్రాల స్కూటీ మోటారు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తణుకు నియోజకవర్గానికి సంబంధించి ప్రస్తుతం 10 వాహనాలు అందజేస్తున్నామని, రానున్న రోజుల్లో మరో 10 వాహనాలు అందుబాటులోకి రానున్నాయని అర్హులైన దివ్యాంగులందరికీ అందచేస్తామని చెప్పారు. మంత్రి కారుమూరి వాహనాలను ప్రారంభించగా, కలెక్టర్ పి.ప్రశాంతి దివ్యాంగులకు వాహనాల తాళాలను అందచేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల డిజేబుల్డ్ అండ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జీసీహెచ్ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్ దివ్యాంగులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓగా సత్యనారాయణ



ఎన్‌వీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈఓ

ఏలూరు(మెట్రో): జిల్లా పరిషత్ నూతన సీఈఓగా ఎన్‌వీవీ సత్యనారాయణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వీవీ సత్యనారాయణ ప్రస్తుతం కాకినాడ ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన జిల్లాలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓగా, ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా విధులు నిర్వహించారు. రెండు మూడు రోజుల్లో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

నరసాపురం ఆర్డీఓగా అత్యుత్ అంబరీష్ బాధ్యతలు



ఆర్డీఓ అంబరీష్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న తహసీల్దార్ ఫాజిల్, కార్యాలయ సిబ్బంది

నరసాపురం: నరసాపురం ఆర్డీఓగా డాక్టర్ ఎం.అత్యుత్ అంబరీష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖపట్టణానికి చెందిన ఆయన 2022 బ్యాచ్ గ్రూప్–1 ద్వారా రెవిన్యూ శాఖలో ప్రవేశించారు. శ్రీకాకుళం కలెక్టరేట్‌లో డిప్యూటీ ట్రైనీ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను నరసాపురం ఆర్డీవోగా ప్రభుత్వం నియమించింది. కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న ఆయన కొంతకాలం పాడేరులో వైద్యశాఖలో సివిల్ సర్జన్‌గా కూడా పనిచేశారు. ఇక్కడ సబ్‌కలెక్టర్‌గా పనిచేస్తున్న ఎం.సూర్యతేజను కేఆర్ పురం ఐటీడీఏ పీవోగా బదిలీ చేశారు. అప్పటి నుంచి పూర్తిస్థాయి అధికారి నియామకం పెండింగ్‌లో ఉంది. ఈ సందర్భంగా అంబరీష్ మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు.

ఆర్డీఓ శ్రీనివాసులు రాజు బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులురాజు

సాక్షి, భీమవరం: భీమవరం రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్(ఆర్డీఓ)గా కె.శ్రీనివాసులురాజు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసులురాజు గ్రూప్ వన్‌లో ఎంపికై శిక్షణ అనంతరం మొట్ట మొదటిసారిగా భీమవరం ఆర్డీఓగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు పనిచేసిన దాసి రాజు కృష్ణా జిల్లా ఉయ్యూరు ఆర్డీఓగా బదిలీ అయ్యారు.

28న శ్రీవారి ఆలయం మూసివేత

ద్వారకాతిరుమల: పాక్షిక చంద్రగ్రహణాన్ని పురస్కరించుకుని ఈనెల 28న మధ్యాహ్నం ఒంటి గంట నుంచి శ్రీవారి ఆలయాన్ని తాత్కాలికంగా మూసివేయనున్నట్టు ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. మరుసటి రోజు 29న తెల్లవారుజామున 4 గంటలకు యథావిధిగా ఆలయ ద్వారాలను తెరచి సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలను అర్చకులు జరుపుతారన్నారు. అనంతరం భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పిస్తామన్నారు.

జెడ్పీ నిధులతో అభివృద్ధి పనులు

- రహదారుల నిర్మాణానికి పెద్దపీట
- ఇప్పటికే రూ.16 కోట్లతో ప్రణాళిక
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రాధాన్యత క్రమంలో పనులు



జెడ్పీ నిధులతో శంకుస్థాపనలు చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీ కోటగిరి శ్రీధర్

ఏలూరు (మెట్రో): జిల్లా పరిషత్ నిధులతో అభివృద్ధి పనులకు ఉమ్మడి జిల్లాలో శ్రీకారం చుట్టారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 48 మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చురుగ్గా సాగుతున్నాయి. ఆర్థిక సంఘ నిధులు, జిల్లా పరిషత్ సాధారణ నిధుల ద్వారా మండలాల వారీగా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించారు. గతంలో దిశా నిర్దేశం లేకుండా చేపట్టిన పనులకు స్వస్తి చెప్పి ప్రస్తుతం ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు నిర్ణయించి ఆ మేరకు విధి విధానాలు ఖరారు చేశారు. ప్రజలకు అవసరమైన అభివృద్ధిని గుర్తించి ప్రధానమైన తాగునీరు, డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలపై దృష్టి కేంద్రీకరించారు. దీనిలో భాగంగా 48 మండలాల్లో ప్రాధాన్యత క్రమంలో పనులను గుర్తించి ఆయా పనులకు నిధులు కేటాయింపులు చేస్తున్నారు.

రోడ్లు, డ్రెయినేజీలకు ప్రాధాన్యం : ప్రస్తుతం రూ.16 కోట్లతో పలు అభివృద్ధి పనులకు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా ఇప్పటికే రూ.60 లక్షల నిధులతో పెనుమంట్ర మండలం ఆలమూరులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజి, పోలవరం నియోజకవర్గంలో సుమారు రూ.కోటి వ్యయంతో సత్యసాయి మంచినీటి పథకం అభివృద్ధి, దేవరపల్లి మండలం త్యాజంపూడి మరికొన్ని గ్రామాల్లో రూ.కోటి నిధులతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం, పెదపాడు మండలం సత్యవోలులో డ్రెయిన్ల అభివృద్ధి, ఇలా ప్రజలకు అవసరమైన అభివృద్ధిని గుర్తించి ఆయా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. నిధుల లభ్యత ఆధారంగా ప్రతి మండలంలోనూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మరికొన్ని నిధులను మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భవిష్యత్‌లో జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో మరిన్ని పనులు చేపడుతూ జగనన్న సంక్షేమ పాలన అందించేందుకు జెడ్పీ చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నారు.

ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు



ప్రాధాన్యత క్రమంలో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ జిల్లాను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము. జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఇప్పటికే రూ.16 కోట్లతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 48 మండలాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నాము. ప్రజలకు అత్యవసరమైన తాగునీరు, డ్రెయిన్లు, రోడ్లు వంటి వాటిపై దృష్టి కేంద్రీకరించి పనులు చేపడుతున్నాం.

– ఘంటా పద్మశ్రీ, జెడ్పీ చైర్‌పర్సన్

ఆక్వా సదస్సుకు ఆహ్వానం



ఎంపీ మిథున్‌రెడ్డిని ఆహ్వానిస్తున్న దృశ్యం

కాళ్ల: వచ్చే నెల రెండో తేదీ నుంచి మూడురోజుల పాటు కాళ్ల మండలం పెద అమిరంలో ఆక్వా ఎక్స్ ఇండియా ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు ఆక్వా ఎక్స్ సీఈవో దంతులూరి వేణు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు బుధవారం తెలిపారు. నవంబర్ 2, 3, 4 తేదీల్లో మూడు రోజులపాటు రాధాకృష్ణ కన్వెన్షన్ సెంటర్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎంపీ, వైఎస్సార్‌సీపీ ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని ఆహ్వానించినట్లు తెలిపారు. 100 స్టాళ్లకు పైగా ప్రదర్శన నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారి వెంట టీటీడీ బోర్డు మెంబర్ గాదిరాజు సుబ్బరాజు ఉన్నారు.

తణుకు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలి

మంత్రి కారుమూరి



తణుకులో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి, చిత్రంలో కలెక్టర్ ప్రశాంతి

తణుకు అర్బన్: తణుకు నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలసికట్టుగా పనిచేసి తణుకు ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందువరసలో ఉంచేందుకు కృషిచేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు మునిసిపల్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ పి.ప్రశాంతి అధ్యక్షతన నిర్వహించిన తణుకు నియోజకవర్గ స్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు మరింత చేరువ చేసేలా నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారని చెప్పారు. నియోజకవర్గంలోని అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి నిర్వహించే సమీక్షల్లో ప్రజలెదుర్కొనే పలు సమస్యలు పరిష్కారానికి నోచుకుంటాయని చెప్పారు. ప్రజావసరాల పనులన్నీ త్వరితగతిన పూర్తిచేసేలా అధికార యంత్రాంగమంతా కృషిచేయాలని, ప్రజలు తమకు ఈ సమస్య ఉందని చెప్పిన ప్రతి విషయాన్ని సంబంధిత అధికారులు, సిబ్బంది తక్షణమే పరిష్కరించేలా కార్యాచరణ చేయాలని సూచించారు. వివిధ శాఖల్లో ప్రజావసరాల కోసం చేపట్టిన పనులన్నీ త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంకా ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకునే అర్హులందరికీ 90 రోజుల కార్యక్రమం కింద చేపట్టాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి యూరియా కొరతలేదని, ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ఆర్‌బీకే సిబ్బంది సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ, ఆర్ అండ్ బీ, పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ పరిధిలోని అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలన్నారు. కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ అధికారుల సమీక్ష సమావేశంలో ప్రజాప్రతినిధుల ద్వారా వచ్చే ప్రజల సమస్యలపట్ల అధికార యంత్రాంగమంతా వెంటనే స్పందించాలని సూచించారు. చిన్నపాటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, గ్రీవెన్స్ అన్నిటిని పూర్తి స్థాయిలో పరిశీలించి సంబంధిత విభాగాలకు చేరవేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవెన్యూ, గ్రామీణ నీటిసరఫరా, పశుసంవర్థకం, వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాంఘిక సంక్షేమం, జలవనరుల శాఖ, విద్యుత్ తదితర విభాగాలపై సమావేశంలో వచ్చిన పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె.చెన్నయ్య, ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కేటీ సుధాకర్, తహసీల్దారు పీఎన్‌డీ ప్రసాద్, ఎంపీడీఓ కె.కిరణ్‌కుమార్, ఏఎంసీ చైర్‌పర్సన్ నత్తా కృష్ణవేణి, ఎంపీపీ ఆర్.ధనరాజు, జెడ్పీటీసీలు ముళ్లపూడి అన్నపూర్ణదేవి, అడ్డాల జానకి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, తణుకు మండల అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, అత్తిలి మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

27న నరసాపురంలో వైఎస్సార్‌సీపీ బస్సు యాత్ర

పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సామాజిక బస్సు యాత్ర నరసాపురం నియోజకవర్గంలో ఈ నెల 27న నిర్వహిస్తోన్నట్టు ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చెప్పారు. బుధవారం పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బస్సుయాత్ర వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ఏం చేశాం, భవిష్యత్‌లో ఏం చేయబోతున్నామనే లక్ష్యంతో రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ బస్సు యాత్రలు చేస్తుందని చెప్పారు. 45 రోజులపాటు నిర్విరామంగా జరిగే ఈ యాత్రను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగించిందని పేర్కొన్నారు. కరోనాతో ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారయినా ప్రభుత్వం అటు సంక్షేమానికి, ఇటు అభివృద్ధికి లోటు లేకుండా ముందుకు వెళ్లిందని చెప్పారు.

నరసాపురంలో బస్సు యాత్ర ప్రారంభం

గోదావరి జిల్లాలకు సంబంధించి మొదటిగా నరసాపురంలోనే బస్సు యాత్ర ప్రారంభమవుతోందని ముదునూరి వివరించారు. 27న మధ్యాహ్నం మొగల్తూరులో బస్సు యాత్ర ప్రారంభమవుతుందని చెప్పారు. మొగల్తూరు మీదుగా రామన్నపాలెం, ఎల్‌బీచర్ల మీదుగా నరసాపురం చేరుకుంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు పట్టణంలోని సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ యాత్రలో మంత్రులు చెల్లుబోయిన గోపాలకృష్ణ, తానేటి వనిత, కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు, సీదిరి అప్పలరాజు, మాజీ మంత్రి పేర్ని నాని, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తదితరులు పాల్గొంటారన్నారు. జనవరి 1 నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు రావాలో వివరిస్తూ పర్యటనలు ఉంటాయని చెప్పారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ, మొగల్తూరు జెడ్పీటీసీ తిరుమాని బాపూజీ, పార్టీ సీనియర్ నాయకులు చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, బూసరపు జయ, డీసీసీబీ డైరెక్టర్ ఇంజేటి జాన్ కెనడీ, కావలి నాని, కడలి పెద్దిరాజు, కాకిలేటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 18 చోట్ల సురక్ష శిబిరాలు

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లావ్యాప్తంగా బుధవారం 18 ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డి.మహేశ్వరరావు తెలిపారు. భీమవరం మండలంలో కె.అన్నవరం, భీమవరం అర్బన్‌లో దుర్గాపురం, మారుతీనగర్, ఎస్పీ స్ట్రీట్, తాడేపల్లిగూడెం మండలంలో రామన్నగూడెం, తాడేపల్లిగూడెం ఎన్టీఆర్ జంక్షన్, తణుకు బ్యాంక్ కాలనీ, కొమ్మాయి చెరువుగట్టు, ఇరగవరం మండలం ఓగిడి, ఉండి మండలం యండగండి, కాళ్ల మండలం ఏలూరుపాడు, పెనుగొండ మండలం రామన్నపాలెం, ఆచంట మండలం అయోధ్యలంక, పాలకొల్లు మండలం పాలకొల్లు గ్రామీణ–2, యలమంచిలి మండలం ఇలపకుర్రు, నరసాపురం మండలం పసలదీవి, మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్, వీరవాసరం పంచాయతీ ఆఫీస్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తారు.

ఆర్బీకేల్లో ఈ-క్రాప్ సవరణ

సాక్షి, భీమవరం: ఖరీఫ్ 2023 సీజన్‌లో 2,30,052 ఎకరాలలో పంటల సాగు, క్రాప్ పూర్తి చేశామని జిల్లా వ్యవసాయాధికారి జెడ్.వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. జిల్లాలో గ్రామాలలో అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద నెల 26 నుంచి 29 వరకు ఈ–క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శిస్తామన్నారు. గ్రామ సభలు కూడా నిర్వహిస్తామన్నారు. ఈ గ్రామ సభలలో ముసాయిదా జాబితాలో ఉన్న రైతుల ఈ క్రాప్ నమోదులో ఉన్న అన్ని వివరాలు సమగ్రంగా చదివి వినిపిస్తామన్నారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే సవరణ కోసం సంప్రదించి రాతపూర్వకంగా అభ్యంతరాలను తెలపాలన్నారు. ఈ క్రాప్ 2023 సీజన్ సవరణ కోసం ఇది ఆఖరి అవకాశమని తుది జాబితా విడుదల తరువాత ఎలాంటి మార్పులు, చేర్పులు ఉండవన్నారు.

పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ కలెక్టరేట్ ఛాంబర్‌లో బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులతో ఆయా కార్పొరేషన్లు అమలు చేస్తున్న పథకాలపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వివిధ పథకాల ద్వారా రుణాలు అందజేయాలని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్‌కు సూచించారు. ఆయా కార్పొరేషన్లలో ఏ ఏ పథకాలు అమలు జరుగుతున్నాయి, సబ్సిడీ ఎంత తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీఎం విశ్వకర్మ యోజన పథకానికి లబ్ధిదారులను ప్రోత్సహించాలని ఎస్సీ కార్పొరేషన్ అధికారికి సూచించారు. సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ పుష్పలత, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు గణపతి రావు, శోభ రాణి, పుష్ప రాణి పాల్గొన్నారు.

రేపు వైఎస్సార్‌సీపీ కార్యవర్గ సమావేశం

ఏలూరు టౌన్: వైఎస్సార్‌సీపీ ఏలూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఈనెల 27న ఏలూరులో నిర్వహిస్తున్నామని జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆళ్ల నాని చెప్పారు. ఏలూరు శనివారపుపేట సారథి కల్యాణ మండపంలో ఉదయం 10 గంటలకు ఈ సమావేశాన్ని నిర్వహిస్తారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు ఎంపీ మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్ హాజరవుతారని తెలిపారు. ఏలూరు ఎంపీ, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హాజరవుతారని తెలిపారు. సమావేశానికి వైఎస్సార్‌సీపీ జిల్లా పార్టీ కమిటీ సభ్యులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా అనుబంధ విభాగాల ప్రెసిడెంట్లు, జేసీఎస్ కన్వీనర్లు, టీటీడీ బోర్డు మెంబర్లు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, జిల్లా కార్పొరేషన్ చైర్మన్లు, ఏఎంసీ చైర్మన్లు, నియోజకవర్గ స్థాయి పరిశీలకులు, జోనల్ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

వైభవంగా ధ్వజారోహణం

- చరాచర సృష్టికి ఆహ్వానం
- వెండి శేషవాహనంపై శ్రీవారి తిరువీధి సేవ
- నేటి రాత్రి కల్యాణోత్సవం



వెండి శేష వాహనంపై శ్రీవారు



ధ్వజ పటానికి హారతులిస్తున్న అర్చకులు



కల్యాణ వేదికను నిర్మిస్తున్న సిబ్బంది



ద్వారకా కృష్ణ అలంకారంలో శ్రీవారు

ద్వారకాతిరుమల: చిన్నతిరుపతి క్షేత్రంలో జరుగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు చరాచర సృష్టిని ఆహ్వానిస్తూ.. బుధవారం రాత్రి నిర్వహించిన ధ్వజారోహణ వేడుక భక్తకోటికి నేత్రపర్వమైంది. వైఖానస ఆగమోక్తంగా ఇంద్రాది అష్ట దిక్పాలకులను, భేరీ దేవతలను, గంధర్వ, కిన్నెర, కింపురుషాది దేవగణాలను, సప్త అధోలోక జీవులను స్వాగతిస్తూ.. లాంఛనంగా వేద మంత్రోచ్చరణలతో ఆలయ ధ్వజస్తంభంపై అర్చకులు గరుడ పటాన్ని ఎగురవేశారు. అంతక ముందు రుత్విగ్వరణ, మృద్గ్రహణ నిర్వహించిన అర్చకులు పుట్టమన్నును, నవధాన్యాలను తెచ్చి ఆలయ యాగశాలలో ఏర్పాటు చేసిన పాలికల్లో శాస్త్రోక్తంగా పోసి అంకురార్పణ జరిపారు. అనంతరం చినవెంకన్న బ్రహ్మోత్సవాల వీక్షణకు సర్వదేవతలను ఆహ్వానించే దిశగా ధ్వజారోహణ నిర్వహించారు. అనంతరం గరుడ ప్రసాదాన్ని భక్తులకు, సంతానం లేని మహిళలకు అందించారు. ఆ తరువాత వెండి శేష వాహనంపై స్వామివారి తిరువీధి సేవ నేత్రపర్వంగా జరిగింది. ఆలయ ముఖ మండపంలో స్వామివారు ద్వారకా కృష్ణ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీహరి కళాతోరణ వేదికపై జరిగిన పలు సాంస్కృతి కార్యక్రమాలు భక్తులను అలరించాయి.

బ్రహ్మోత్సవాల్లో నేడు :

- ఉదయం 7 గంటలకు సూర్యప్రభ వాహనంపై తిరువీధి సేవ
- సాయంత్రం 5 గంటల నుంచి ఎదుర్కోలు ఉత్సవం
- రాత్రి 8 గంటల నుంచి శ్రీ స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం
- అనంతరం వెండి గరుడ వాహనంపై గ్రామోత్సవం
- ఉదయం 8.30 నుంచి రాత్రి 9 గంటల వరకు వేద పారాయణలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- శ్రీవారి ప్రత్యేక అలంకారం : మోహిని

శ్రీవారి తిరుకల్యాణానికి సర్వం సిద్ధం

శ్రీవారి కల్యాణ మహోత్సవానికి క్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆలయ తూర్పురాజగోపుర ప్రాంతంలో స్వామివారి కల్యాణ వేదిక నిర్మాణ పనులు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఈ పనులు గురువారం సాయంత్రం నాటికి పూర్తవుతాయని ఆలయ ఈఓ వేండ్ర త్రినాథరావు తెలిపారు. ఆలయ పరిసరాలతో పాటు, కల్యాణ వేదిక ప్రాంతాన్ని పచ్చిపూలతో అలంకరిస్తున్నారు. కల్యాణ వేడుక అనంతరం స్వామివారి తిరువీధి సేవకు వినియోగించే వెండి గరుడ వాహనాన్ని ఇప్పటికే ముస్తాబు చేశారు. రాత్రి 8 గంటల నుంచి ప్రారంభమయ్యే స్వామి, అమ్మవార్ల కల్యాణ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, న్యాయమూర్తులు, జిల్లా అధికారులు పాల్గొంటారని ఈఓ తెలిపారు.

బీచ్ ఫెస్టివల్‌కు ప్రణాళిక రూపొందించండి

భీమవరం (ప్రకాశంచౌక్): పేరుపాలెం బీచ్ ఫెస్టివల్‌కు ముందస్తు ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో టూరిజం, రెవెన్యూ శాఖల అధికారులతో సమావేశమై పేరుపాలెం బీచ్ ఫెస్టివల్ నిర్వహణపై సమీక్షించారు. 2024 జనవరి మూడవ వారంలో బీచ్ ఫెస్టివల్ నిర్వహణకు తేదీలు ఖరారు చేయాలని తెలిపారు. ఫుడ్ స్టాల్స్, డ్వాక్రా, లేసు ఉత్పత్తులు, బీచ్ గేమ్స్, గాలిపటాల పోటీలు, ఫైర్ వర్క్స్, సంగీత విభావరి, తదితర ఈవెంట్స్ నిర్వహించేలా షెడ్యూల్ రూపొందించాలన్నారు. సమావేశంలో నరసాపురం ఆర్డీఓ డాక్టర్ ఎం.అచ్యుత అంబరీష్, టూరిజం రీజనల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, టూరిజం డీఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బేటీ బచావో బేటీ పడావో

బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ చాంబర్‌లో కలెక్టర్ విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమం శాఖల అధికారులతో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నినాదాలకే పరిమితం కాకుండా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. లింగ వివక్షను ప్రజల మనసుల నుంచి దూరం చేయాలన్నారు. ప్రతి నెల పాఠశాలలో ఆడపిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించి ప్రోగ్రెస్ కార్డు లాగా అందజేయాలన్నారు. బాల్య వివాహాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ పెద్ద ఎత్తున కొనసాగించాలన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ బస్సు యాత్ర జయప్రదం చేయండి


మాట్లాడుతున్న చీకటిమిల్లి మంగరాజు

తాడేపల్లిగూడెం (టీఓసీ): వైఎస్సార్ సీపీ సామాజిక, సాధికారత బస్సు యాత్ర ఈనెల 26 నుంచి జరుగుతున్నందున దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు చీకటిమిల్లి మంగరాజు కోరారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన 53 నెలల్లో చిత్తశుద్ధితో పనిచేశారని కొనియాడారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి నాలుగు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వస్తే, వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత 2.07 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 80 శాతం ఉద్యోగాలు లభించాయన్నారు. రాష్ట్రంలో ఉన్న పేదల ఖాతాల్లోకి నేరుగా రూ 2.38 లక్షల కోట్లు పడ్డాయని, ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఎ.ఆనంద్, ఏసురత్నం, అబ్రహం, గోపి పాల్గొన్నారు.

వెంకన్న సేవలో భవానీ భక్తులు

ద్వారకాతిరుమల: శ్రీవారి దివ్య క్షేత్రం భవానీ దీక్షాధారులతో బుధవారం కిటకిటలాడింది. దసరా ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని విజయవాడ దుర్గ గుడిలో దీక్షలు విరమించిన భక్తులంతా ద్వారకాతిరుమల క్షేత్రానికి చేరుకుంటున్నారు. దీంతో దర్శనం క్యూలైన్లు, ఆలయ తూర్పు రాజగోపురం, అనివేటి మండపం, పరిసర ప్రాంతాలు భక్తులతో పోటెత్తాయి. రాత్రి వరకు రద్దీ కొనసాగింది.

ఆరోగ్య సురక్షకు.. 'ప్రత్యేక'ం


భీమవరం శిబిరంలో ఓ బిడ్డను పరీక్షిస్తున్న వైద్యురాలు


మహదేవపట్నంలో ఓ మహిళను పరీక్షిస్తున్న గైనకాలజిస్టు

- జగనన్న సురక్ష క్యాంపుల్లో సేవలందిస్తున్న ప్రత్యేక వైద్యులు
- పేదలకు వైద్యంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్న వైద్య నిపుణులు
- జిల్లా వ్యాప్తంగా క్యాంపుల్లో అందుబాటులో స్పెషలిస్టులు

భీమవరం (ప్రకాశం చౌక్): ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తోంది. ప్రతి పల్లెలో, ప్రతి వార్డులో ప్రజల ఆరోగ్య అవసరాలపై సర్వే చేసి అనంతరం అవే ప్రాంతాల్లో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోంది. అయితే ఈ క్యాంపుల్లో ప్రజలకు ప్రత్యేక వైద్య నిపుణులను అందుబాటులో ఉంచడం ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తోంది. గత నెల 30 తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు జరుగుతున్నాయి. ప్రతి క్యాంపులో ముగ్గురు నుంచి నలుగురు స్పెషలిస్టు వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు ఆయా వ్యాధులకు సంబంధించి ఆరోగ్య పరీక్షలు చేసి మందులను ఉచితంగా అందిస్తున్నారు. అయితే గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈ వైద్య శిబిరాల్లో ఎక్కువ మంది స్పెషలిస్టు వైద్యులు వచ్చి సేవలు అందిస్తున్నారు. దీంతో అటు ప్రజల్లోనూ, ఇటు స్పెషలిస్టు వైద్యులు ఉత్సాహంగా ఉన్నారు.

సంతృప్తి వ్యక్తం చేస్తున్న వైద్యులు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య సేవలు అందించడంపై స్పెషలిస్టు వైద్యులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ వద్దకు వచ్చే కొంత మంది రోగులకు మాత్రమే వైద్య సేవలు అందించే తాము గత 25 రోజులుగా ప్రజల మధ్య ఉండి ఎక్కువ మందికి వైద్య సేవలు అందించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కరోనా సమయంలో విస్తృత వైద్య సేవలు అందించే పరిస్థితి లేక కొందరు ప్రాణాలు రక్షించలేకపోయామనే బాధ ఉండేదని, కానీ నేడు పెద్ద సంఖ్యలో ప్రజలకు వైద్య సేవలు అందించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించడంతో వైద్య వృత్తికి పూర్తి న్యాయం చేస్తున్నామనే భావన కలుగుతోందని అంటున్నారు.

అందుబాటులో 91 మంది స్పెషలిస్టు వైద్యులు

జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో జిల్లా వ్యాప్తంగా 91 మంది స్పెషలిస్టు వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. ఆరోగ్యశ్రీలో 41 మంది, వైద్యవిధాన పరిషత్ నుంచి 40 మంది, ఐఎంఏ నుంచి 10 మంది స్పెషలిస్టు వైద్యులు సురక్ష క్యాంపుల్లో వైద్య సేవలు అందిస్తున్నారు.

జిల్లాలో స్పెషలిస్టు వైద్యుల వివరాలు

విభాగం	సంఖ్య
స్త్రీల వైద్యులు	19
ఎముకలు	18
జనరల్ మెడిసిన్	7
జనరల్ సర్జన్స్	13
పిల్లల వైద్యులు	14
ఈఎన్‌టీ	4
చర్మవ్యాధుల నిపుణులు	4
మానసిక వైద్యులు	3
మత్తు వైద్యులు	3
కంటి వైద్యులు	1
ఎమెర్జెన్సీ మెడిసిన్	1
పల్మనాలజిస్టు	1
మైక్రో బయాలజీ	1
పేథాలజిస్ట్	1

సంతోషంగా ఉంది



పల్లెల్లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులకు వెళ్లి మహిళలకు వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించడంతో వృత్తికి పూర్తి న్యాయం చేసినట్లు అయింది. గర్భిణులు, పెద్ద వయస్సు మహిళలకు కూడా సేవలు అందించే అవకాశం ఈ క్యాంపుల ద్వారా లభించింది. నేను 10 క్యాంపులకు హాజరై వైద్య సేవలు అందించాను.

– డాక్టర్ .కె.సింధీ ఆనంద్, గైనకాలజిస్టు

ఎంతో సంతృప్తిగా ఉంది



జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడం ఎంతో సంతృప్తిగా ఉంది. ఇప్పటివరకు 12 క్యాంపులకు హాజరై ఎక్కువ మందికి వైద్య సేవలు అందించాను. ఈ అవకాశం ప్రభుత్వం మాకు కల్పించడం సంతోషంగా ఉంది. ఎముకలకు సంబంధించి పెద్ద వయస్సు వారికి వైద్య సేవలు అందించడంతో వారు మాపై చూపిన అభిమానం, ఆపాయ్యత మార్చిపోలేనిది.

– డాక్టర్ శివశంకర్, ఆర్థోపెడిక్ వైద్యులు

ప్రజలకు సేవ చేసే అవకాశం



ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు ప్రవేశపెట్టి ఈ క్యాంపుల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వైద్య సేవలు అందించే అవకాశం కల్పించింది. నిత్యం ఆస్పత్రిలో ఉండి వైద్య సేవలు అందించే మేము గ్రామాల్లోకి వచ్చి చిన్నా పెద్దా అందరికి వైద్య సేవలు అందించడం సంతోషంగా ఉంది. ఇప్పటివరకు 6 క్యాంపులకు హాజరై వైద్య సేవలు అందించా.

– జి.సత్యనారాయణరాజు, జనరల్ మెడిసిన్

గడపగడపకు సంక్షేమం


తణుకు టౌన్: కొమరవరంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

మృతుల కుటుంబాలకు మంత్రి కారుమూరి పరామర్శ


బాలాజీ తల్లిని ఓదారుస్తున్న మంత్రి కారుమూరి


పేరుపాలెం ఘటనలో బాధితులను పరామర్శిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: విహారయాత్రకు వెళ్లి అసువులు బాసిన బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తాళ్లరేవు మండలం గోపులంక గోదావరిలో మునిగి మృతి చెందిన తణుకుకు చెందిన యువకులు ఫణీంద్ర గణేష్, రవితేజ, బాలాజీ, సాయికార్తీక్‌లతోపాటు పేరుపాలెంలో సముద్రస్నానానికి వెళ్లి మృతి చెందిన గొరస నాగ శ్రీలక్ష్మీసావిత్రి, అనుపోజు రఘువర్మ, గల్లంతైన అనుపోజు వసంతకుమార్ కుటుంబసభ్యులను మంత్రి కారుమూరి బుధవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మృతులకు సంబంధించి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున కుటుంబ సభ్యులకు అందజేశారు. సీఎం వైఎస్ జగన్‌తో మాట్లాడి సాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కారుమూరికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబసభ్యులు

గోపులంకలో గోదావరిలో స్నానానికి దిగి గల్లంతైన ఘటనలో మంత్రి కారుమూరి ఎంతో చొరవ చూపించారని బాధిత కుటుంబసభ్యులు కన్నీళ్ల పర్యంతమై చెప్పారు. తమ కుమారులు గోదావరిలో మునిగిపోయిన విషయం తెలిసిన వెంటనే అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేసి గజ ఈతగాళ్లతో వెతికించడంతోపాటు ఆ ప్రాంతంలో కావాల్సిన సదుపాయాలు కలుగజేయడం, మృతదేహాలకు త్వరితగతిన పోస్టుమార్టం చేయించి అంబులెన్స్‌లు పురమాయించి తణుకు తీసుకురావడంలో మంత్రి కారుమూరి ఎంతో సహాయం చేశారని వారంతా ముక్తకంఠంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, రామకృష్ణ, బొల్లాడ శ్రీను, మారిశెట్టి శేషగిరి, పుల్లెపు సూర్యచంద్రరావు, షాలేమ్ అమర్నాథ్ పాల్గొన్నారు.

వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

నరసాపురం రూరల్: చేపల వేటకు వెళ్లిన ఓ మత్స్యకారుడు మృత్యువాత పడ్డాడు. మొగల్తూరు ఎస్సై ఎం వీరబాబు కథనం ప్రకారం.. పేరుపాలెం నార్త్ పంచాయతీ ఏటిమొండి గ్రామానికి చెందిన వైదాని నాగపండు (59) అనే మత్స్యకారుడు బుధవారం వేకువజామున గ్రామంలోని ఉప్పుటేరులో వేటకు వెళ్లాడు. వేటాడుతుండగా వేటకు తీసుకెళ్లిన వలలో చిక్కుకుని ఉప్పుటేరు ఉధృతితో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. నాగపండుకు భార్య, నలుగురు కుమారులు, ఒక కుమార్తె సంతానం. కుమారుడు నాగరాజకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే..

ఏలూరు టౌన్: వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కట్టుకున్న భర్తను భార్య ప్రియుడితో కలిసి హత్య చేయించిందని నూజివీడు డీఎస్పీ అశోక్‌కుమార్ గౌడ్ చెప్పారు. వేగివాడ హత్య కేసును కేవలం 24 గంటల్లో ఛేదించినట్లు తెలిపారు. ఏలూరులోని పెదవేగి సర్కిల్ కార్యాలయంలో బుధవారం రాత్రి నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు. వేగివాడకు చెందిన నల్లిమెల్లి రమేష్, రిబ్కాకు 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. కూలి పనులు చేసుకుని జీవిస్తున్నారు. రిబ్కా ఆటోలో కూలి పనులకు వెళుతుండేది. ఈ క్రమంలో ఆటో డ్రైవరు కె.కన్నాపురానికి చెందిన కమ్మిలి శ్రీనివాసరావు అలియాస్ శ్రీనుతో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధంగా మారింది. దీంతో భర్త రమేష్ వీరిని తీవ్రంగా హెచ్చరించాడు. నాలుగేళ్ల క్రితం రిబ్కా పుట్టింటికి వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా పిల్లల కోసం రిబ్కా, రమేష్‌ను కలపాలని పెద్దలు భావించి రిబ్కాకు నచ్చజెప్పటంతో ఈనెల 15న కాపురానికి వచ్చింది. దీంతో తన పరిస్థితి ఏంటంటూ శ్రీను రిబ్కాను అడగడంతో రమేష్‌ను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈనెల 24న రాత్రి శ్రీను ఆయిల్‌పామ్ గెలలు కోసే కత్తి తీసుకుని వేగివాడకు వచ్చాడు. రిబ్కా ఇంటికి వచ్చి ఆమె సహకారంతో నిద్రపోతున్న రమేష్‌ను బయటకు పిలిచి కత్తితో విచక్షణా రహితంగా నరికాడు. అనంతరం శ్రీను పరారయ్యాడు. రక్తపు మడుగులో ఉన్న రమేష్‌ను ఏలూరుకు, అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తీసుకువెళ్లగా అక్కడ చికిత్సపొందుతూ మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు నిందితుల కోసం గాలించారు. బుధవారం జంగారెడ్డిగూడెంరూటులో కొప్పులవారిగూడెం సమీపంలో నిందితుడు శ్రీనును, రిబ్కాను పోలీసులు అరెస్ట్ చేసి, వారి నుంచి హత్యకు ఉపయోగించిన కత్తి, బైక్, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ
డివిజనల్ కార్యాలయము, ఫారెస్ట్ కాంప్లెక్స్, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజి ఎదురుగా, రాజమహేంద్రవరం. ఫోన్ నెం. 0883-2467468
Ref 6.5.014.B/Sales/2023/ Date : 19-10-2023
వెదురుగెడలు బహిరంగ వేలము ద్వారా అమ్మకము
[illegible] 2023-24 [illegible] ప్రతి నెల 8, 18వ తేదీలలో [illegible] మరియు 11, 25వ తేదీలలో [illegible] డిపోల నందు ఉదయం 11-00 గంటలకు బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. [illegible] రూ.5,000/- [illegible]
కె.జయశ్రీ, డివిజనల్ మేనేజర్, రాజమహేంద్రవరం

సాక్షి క్లాసిఫైడ్స్



LAND FOR SALE
■ కృష్ణాజిల్లా, హంసలదీవి గ్రామంలో చేపలు, రొయ్యల చెరువులకు అనుకూలమైన 5 & 20 ఎకరాల మాగాణి భూమి అమ్మకమునకు కలదు. ✆ 99590 60109, 97013 66275 [B-1210037]



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2420]
■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 [R-6176]
■ కంపెనీ ప్రొవైడ్ అన్ని రకముల బిజినెస్ ప్రాపర్టీ, పర్సనల్ అగ్రికల్చర్, టేకోవర్ కొరకు DSA & ఏజెంట్స్ కావలెను. Salary+Commission, 9990752820. [T-193]

BUSINESS OFFER
■ Swastika Services Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు Male/Female ఏజెంట్స్ కావలెను. Qul:10th Class, మంచి జీతం+Incentives. సంప్ర: 8267820117. [T-1200098]



■ బ్యాంకింగ్ అనుబంధ సంస్థ నందు రిక్రూట్‌మెంట్ మేనేజర్స్ కావలెను. వ: 20 to 70, స్త్రీ/పు, పార్ట్ / ఫుల్ టైమ్. అ: 10+, పీఎఫ్, జీతం, కమీషన్, ESI, ఇన్సూరెన్స్, ఇన్సెంటివ్ కలవు. ✆ 73969 82204 [R-6175]
■ రాజానగరం GSL మెడికల్ కాలేజి ఎదురుగా గల హాస్టల్ నందు చేయుటకు టిఫిన్ మాస్టర్ కావలెను. కట్టింగ్‌లో అనుభవం గల వారికి ప్రాధాన్యత. ✆ : 97053 08886 [R-6262]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్/ ఫుల్‌టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 91777 36926 [G-801026]
■ మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పనిచేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, P.G చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కూడా ఉంది. 7013216662 [G-48]
■ స్థానిక ఏలూరు నగరంలోని ప్రముఖ బ్యాంక్ నందు పనిచేయుటకు అటెండర్ వెంటనే కావలెను. Q: SSC. వయసు : 45 సం॥లోపు. సంప్ర॥ ✆ 91778 20924. [O-191646]
■ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు వంట/ఇంటి పని చేయుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 20K, ఫోన్: 8977639662, 8977639663 [HA-765]
■ డ్వాక్రా మహిళలు,రిటైర్డ్,నిరుద్యోగులు పెటుబడి మీరే పెట్టుకొని ఇంట్లో ఉంటూ కొవ్వొత్తులు, పెన్సిల్స్, పేపర్ ప్లేట్స్ చేసి ఇవ్వండి వీక్లీ పేమెంట్, సబ్సిడీ లోన్స్. Ph: 9491993545 [H-781295]
■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ:15000-40000/-, ఫ్రీ రూమ్ + భోజనం. Hyd. ఫోన్ : 7995365999 [HA-751]
■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12454]



గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.



SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in అస్తి తనిఖీ కొరకు : 82494 83472
ఇ.-వేలం అమ్మకం ప్రకటన
(సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన అస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. ... "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై ...
ఋణగ్రహీతలు, పార్టనర్స్ & హామీదారులు మరియు లీగల్ వారసులు : మెస్సర్స్ రాఘవ ఆక్వా ట్రేడింగ్ కంపెనీ, ... 1) శ్రీ రెడ్ల వీర రాఘవరావు, 2) శ్రీమతి జల్లి సునీత, ... 3) శ్రీ రెడ్ల వీరరాఘవరావు, ... 4) శ్రీమతి జల్లి సునీత, ... 5) శ్రీమతి రెడ్ల మంగా దేవి, ... 6) శ్రీమతి అవంట ధనలక్ష్మి, ... 7) శ్రీ జనకోటి శ్రీనివాసు, ... 8) శ్రీ రెడ్ల శ్రీనివాసరావు, ...
డిమాండ్ నోటీసు తేది: 28-01-2022 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.25-10-2023 నాటికి రూ.3,53,12,356/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.
అస్తి వివరములు: ...
రిజర్వు ధర : రూ.2,30,00,000/- ధరావత్తు : రూ.23,00,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-
ఇ-వేలం తేదీ : 22-11-2023 సమయం : మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
అస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 01-11-2023 నుండి 21-11-2023 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల
ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు ... www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices ... https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004 ...
తేది: 25-10-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్, # 48-14-111, శ్రీ నిత్య కాంప్లెక్స్, విశాఖపట్నం - 530013. ఫోన్: 0891-2567546, Email id: iob2579@iob.in
స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)
సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:31-01-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.16,38,80,393/- ... "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.16-11-2023న విక్రయించబడునని ...
ఋణగ్రహీత పేర్లు మరియు చిరునామా: 1) మెస్సర్స్ శ్రీ శ్రీనివాస స్పింటెక్స్ (ఇండియా) లిమిటెడ్, డోర్ నెం.8-104 & 105, ... తాడేపల్లిగూడెం ... [illegible]
NPA తేది. 31-03-2021 డిమాండ్ నోటీసు తేది: 30-04-2021
[illegible]
రిజర్వు ధర: రూ.4,94,95,000/- ధరావత్తు ధర: రూ.49,49,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.1,70,09,000/- ధరావత్తు ధర: రూ.17,00,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-
ఇ-వేలం తేది మరియు సమయం: తేది.16-11-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు
[illegible]
తేది: 25-10-2023, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

క్లుప్తంగా

తణుకు పట్టణ సీఐగా నాగరాజు



తణుకు: తణుకు పట్టణ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.నాగరాజు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు, మల్కిపురం పోలీసు స్టేషన్లలో ఎస్సైగా పని చేసిన నాగరాజు ఇటీవల కాలంలో సీఐగా పదోన్నతి పొందిన ఆయన తణుకు పట్టణంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు భీమవరంలోని జిల్లా ఎస్పీ రవిప్రకాష్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆయన స్థానంలో ఇక్కడ పని చేసిన ముత్యాల సత్యనారాయణ రెండు నెలల క్రితమే బదిలీపై విజయవాడ వెళ్లారు. నూతన సీఐ నాగరాజును తణుకు పట్టణ ఎస్సైలు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం (టీఓసీ): తాడేపల్లిగూడెం లయన్స్‌క్లబ్, స్థానిక జనతా చారిటబుల్ ట్రస్ట్ వారి పర్యవేక్షణలో దాత ఈతకోట తాతాజీ సహకారంతో కామినేని హాస్పటల్ విజయవాడ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం ఈ నెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 21వ వార్డు కొబ్బరితోట, బృందావనం లాడ్జి వెనుక నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు వంగపండు రామమోహన్‌రావు, కార్యదర్శి జగదీష్, కోశాధికారి హరిబాబులు వెల్లడించారు. ఆధునిక పరికరాలతో ఈసీజీ, ఈసీహెచ్‌ఓ వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తారని, అవసరమైన వారికి మందులు ఇస్తారని తెలిపారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ముదునూరుపాడులో ముగిసిన కూటములు

పెంటపాడు: దేవుని పరిశుద్ధాత్మశక్తి ద్వారానే స్వస్థత, రక్షణ సాధ్యమని బైబిల్ మిషను అధ్యక్షుడు డాక్టర్ పి. సజీవరావు పేర్కొన్నారు. ముదునూరుపాడు స్వస్థత శాలలో బైబిల్ మిషను ఉపాధ్యక్షుడు అద్దంకి దైవారావు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు కూటాలు బుధవారంతో ముగిసాయి. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. సజీవరావు దేవుని వాక్యం బోధించారు. ఏసుక్రీస్తు ప్రభుని ఆధ్యాత్మిక శక్తిని పొందేందుకు భక్తులు నిరంతరం ప్రార్థనలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషను సంఘ అధికారులతో పాటు, పలువురు దైవసేవకులు మూడురోజుల పాటు పరిశుద్ధాత్మతో కూడిన పలు సందేశాలు బోధించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి జయకవిత, ప్రిన్స్‌జాన్‌వినయ్, ముదునూరుపాడు, జంగారెడ్డిగూడెం ప్రాంతాలకు చెందిన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణపరమాత్మకు పంచామృతాలతో అభిషేకాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని రామచంద్రరావుపేట శ్రీకృష్ణ యోగ ధ్యాన మందిరంలో బుధవారం శ్రీకృష్ణపరమాత్మకు పంచామృత అభిషేకాలు, స్వామివారికి నూతన పట్టు వస్త్రధారణ జరిగింది. అర్చకులు మంగిపూడి సీతారామయ్యచే విశేష పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలను మందిర కార్యదర్శి ఇందుకూరి మోహన్‌రాజు పర్యవేక్షించారు.

భక్తి శ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

తణుకు: పట్టణంలోని స్థానిక జాతీయ రహదారి ఆనుకుని వేంచేసిన శ్రీ ధర్మశాస్త్ర పంచాయతన అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి అయ్యప్ప పడి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురుస్వామి చలపతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజాకార్యక్రమంలో నిత్య పూజారి సత్యనారాయణ, బాబీ, వెంకట్‌లతో పాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు

తాడేపల్లిగూడెం (టీఓసీ): రాష్ట్రవ్యాప్తంగా ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారిచే 26వ తేదీ గురువారం నుంచి వచ్చే నెల 25 వరకు డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డీఎం యేలూరి సత్యనారాయణ మూర్తి తెలిపారు. డోర్ డెలివరీ కొరియర్/పార్శిల్ వివరాలపై వినియోగదారులకు అవగాహన కల్పించనున్నారు. డోర్ డెలివరీ బుక్సింగ్ చేసుకున్న వారికి వారాంతపు లక్కీడ్రా తీసి మాసోత్సవాల్లో బహుమతులు అందజేయనున్నారు. ఆర్టీసీ కార్గో సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాసవి మాతకు పూలంగి సేవ

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని ఏలూరురోడ్డులో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి బుధవారం ఆలయంలో అభిషేకాలు, పూలంగి సేవ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 మంది సుహాసినీలచే 108 రజత కలశములతో, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో విశేష పూజలు నిర్వహించారు.

ప్రజలందరి ఆరోగ్యం.. ప్రభుత్వ ధ్యేయం

- తాడేపల్లిగూడెం, తణుకు డివిజన్లలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు ఏర్పాటు
- ఉచితంగా మందుల పంపిణీ



పెంటపాడు: జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమంలో రిజిస్ట్రేషన్, ఓపీ వద్ద పోటెత్తిన ప్రజలు



అత్తిలి: పాలూరులో పౌష్టికాహారస్టాల్స్‌లో బాలామృతం కిట్‌లను అందజేస్తున్న సర్పంచ్, జెడ్పీటీసీ సభ్యురాలు



పెంటపాడు: రోగులకు మందులు అందజేస్తున్న సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బాలాజీ



తాడేపల్లిగూడెం రూరల్: వైద్య శిబిరం నిర్వహణను పరిశీలిస్తున్న ఎంపీపీ శేషులత, ఎంపీడీవో విశ్వనాథ్



రేలంగి: జగనన్న ఆరోగ్య సురక్షలో మాట్లాడుతున్న నాయకులు



తాడేపల్లిగూడెం రూరల్: జగన్నాథపురం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో



పెంటపాడు: ఆకుతీగపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న డీపీవో

తాడేపల్లిగూడెం రూరల్: ప్రజలందరి ఆరోగ్యం... ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పానుకుమాటి శేషులత అన్నారు. బుధవారం మండలంలోని జగన్నాథపురం-2 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శేషులత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ శిబిరంలో దాదాపు ఐదు వేల నుంచి రూ.10వేలు ఖర్చయ్యే ఏడు రకాల పరీక్షలను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో ఈ వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ఆరోగ్య సురక్ష శిబిరాల్లో వైద్యం పొంది, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎంపీడీవో ఎం.విశ్వనాథ్ మాట్లాడుతూ శిబిరాల్లో గుర్తించిన రోగులను ఉన్నత వైద్యం కోసం ఆసుపత్రులకు తరలించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వం వారికి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందిస్తుందన్నారు. మండల సచివాలయాల కన్వీనర్ ముప్పిడి సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే వైద్యం పేరుతో దళారులు దోచుకుంటున్నారని, ఆ విధానానికి స్వస్తి చెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం వైద్యులు ఏవీ.వెంకటేష్, జి.రూపాదేవి, టి.గౌతమి, టి.సూర్యసుభాషి, ప్రియా తదితరులు రోగులకు వైద్య సేవలందించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, ఆరోగ్య, ఆశా, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్యసేవలు

అత్తిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పేదల ఆరోగ్య సమస్యలను గుర్తించి, మెరుగైన వైద్యసేవలు అందజేస్తున్నారని జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి అన్నారు. అత్తిలి మండలం పాలూరు గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటీసీ జానకి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి ఒక్కరూపాయి ఆర్థిక భారం లేకుండా వైద్యనిపుణులచే ఉచిత వైద్యసేవలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని చెప్పారు. సర్పంచ్ తానుకొండ దయామణి మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారన్నారు. ఈసందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను వారు పరిశీలించారు. గర్భిణులకు సంపూర్ణ పోషణకిట్లను అందజేశారు. వైద్యశిబిరంలో 1024 మందికి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాపేటి సింహాచలం, ఎంపీటీసీ సభ్యుడు శరకడం రామలింగవిష్ణుమూర్తి, వైద్యులు డాక్టర్ ఎల్ సాయిబాలాజీ, డాక్టర్ డి దివ్య, డాక్టర్ పి కిరణ్, డాక్టర్ ఎస్ శాంతారెడ్డి, నేత్రవైద్య నిపుణులు కేఎస్‌కె రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎం శ్రీదేవి, వైఎస్సార్‌సీపీ నాయకులు అడ్డాల వెంకటరత్నంబాబు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్యసురక్షను సద్వినియోగం చేసుకోవాలి

పెంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు సంజీవని వంటిదని, దానిని సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి జీవీకే మల్లికార్జునరావు, జిల్లా వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం పెంటపాడు మండలం ఆకుతీగపాడు సచివాలయం వద్ద వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కోసం వైద్యసేవలే పరమావధిగా భావించి నేడు పేదలకు ఇంటింటికీ ఉచితవైద్య సేవలు చేయిస్తున్న ముఖ్యమంత్రి సేవలను ప్రజలు తప్పక ఆదరించాలన్నారు. ప్రతి గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష శిబిరాల ద్వారా మంచి వైద్యం అందుతోందన్నారు. సుగర్ బీపీ, ఈసీజీ, పలు రకాల వైద్యపరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు, మందులు అందించి ఇక్కడ నయం కాని వ్యాధులు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసే ఈ కార్యక్రమం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, పార్టీ గౌరవ అధ్యక్షుడు గుండుమోగుల సాంబయ్యలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వల్ల ఖర్చులేకుండా ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందించడం ఒక చరిత్ర అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జీవీ శేషగిరిరావు, ఎంపీడీవో సీహెచ్. బాలాజీ, ఈవోపీఆర్డీ ప్రసాద్, పెంటపాడు, ముదునూరు వైద్యాధికారులు డాక్టర్ పూజిత, పెంటపాడు వైద్యాధికారి డాక్టర్ తోట రాజేష్, కార్యదర్శి అనిల్, ప్రత్యేక వైద్యులు డాక్టర్ నవీన్ (ఆర్థో) కంటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఎంపీహెచ్‌ఈవో సత్యనారాయణ, సహాయకులు రమణ, సునంద, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశకార్యకర్తలు, ఏఎన్ఎంలతో పాటు, ముదునూరు, పెంటపాడు పీహెచ్‌సీలకు చెందిన వైద్యసిబ్బంది, ఈశ్వరి, మెర్సీ, రజనీరత్నం, నాగమణి, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జీజీబీ విజయలక్ష్మి, పాల్గొన్నారు.

రేలంగిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఇరగవరం: మండలంలోని రేలంగి-4 సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల ప్రత్యేక అధికారి, జిల్లా డ్వామా పీడీ రాజేశ్వరరావు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రజలను ఆరోగ్యవంతులుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ శిబిరంలో 1067మందికి పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చేబ్రోలు స్వరాజ్యం, వైస్ ఎంపీపీ చీలీ మెంట రాజు, ఎంపీటీసీ దాసిరెడ్డి మహాలక్ష్మి, ఎంపీటీసీ మండల మహిళాధ్యక్షురాలు మెట్ల కిర్మయి, గ్రామ పార్టీ అధ్యక్షుడు పులుపు అనిల్, పులుపు సునీల్, డీసీఎంఎస్ డైరెక్టర్ పెన్మెత్స సుబ్బరాజు, మండల పార్టీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, నాయకులు చేబ్రోలు పెద్దిరాజు, వద్దే మార్కేండేయులు, మైనం పాము, ఎంపీడీవో ఎ శ్రీనివాస్, అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిల్లులు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు, తదితరులు

తాడేపల్లిగూడెం రూరల్: రైతులు ధాన్యం విక్రయానికి రైస్ మిల్లుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆర్‌బీకే ఇన్‌చార్జిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, రైస్ మిల్లుల ప్రతినిధులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడారు. తాడేపల్లిగూడెం ఆర్డీవో కే.చెన్నయ్య మాట్లాడుతూ ధాన్యంలో తేమ శాతం చూసే యంత్రాలు సక్రమంగా పనిచేసేలా చూడాలన్నారు. తేమ శాతం విషయంలో రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడితే సీజ్ చేసి, రెండేళ్ల పాటు ధాన్యం కొనుగోలు ప్రక్రియకు దూరంగా పెడతామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు సిబ్బంది సమన్వయం చేసుకుని ఆర్బీకేల్లో అన్ని పరికరాలు ఉండేలా చూడాలన్నారు. ధాన్యం రవాణాకు ఎవరైనా సొంత వాహనాలను వినియోగించాలంటే ఆర్బీకే సిబ్బందిని, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్‌ను సంప్రదించాలన్నారు. జీపీఎస్ పరికరాన్ని అమర్చుకుని ప్రోక్యూర్‌మెంట్ స్థలంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. కాగా, రైస్ మిల్లు ప్రతినిధులు సమావేశానికి హాజరు కాకపోవడంతో ఆర్డీవో చెన్నయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ఏడీ మురళీకృష్ణ, పెంటపాడు తహసీల్దార్ శేషగిరిరావు, గూడెం మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి ఊరేగింపు



తాడేపల్లిగూడెం మండలం ముత్యాలంబాపురం శ్రీముత్యాలమ్మ వారి గ్రామోత్సవం దృశ్యం



పాతూరులో కనకదుర్గమ్మ ఊరేగిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని ముత్యాలంబాపురం శ్రీముత్యాలమ్మ వారి గ్రామోత్సవం బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ఉద్వాసన పూజలు జరిపారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన యడ్లబండిపై అమ్మవారిని ఆశీనులను చేసి, ముత్యాలంబాపురం, ఉప్పాకపాడు గ్రామాల్లో ఊరేగించారు. మంగళ వాయిద్యాలు, కోయ డ్యాన్సుల మధ్య అమ్మవారి గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. అనంతరం గోదావరి ఏలూరు కాలువలో నిమజ్జనం చేశారు. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ మాకా బాలాజీ, ఆలయ కార్యనిర్వహణాధికారి పి.హరేరాంప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కనకదుర్గమ్మ ఊరేగింపు

తాడేపల్లిగూడెం (టీఓసీ): దసరా మహోత్సవాల ముగింపును పురస్కరించుకొని పట్టణంలోని పాతూరు కనకదుర్గమ్మ వారిని 11వ రోజు బుధవారం పాతూరు పరిసర ప్రాంతాలలోను, పట్టణ పుర వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. డప్పు వాయిద్యాలతో, బుట్టబొమ్మల విన్యాసాలతో ఊరేగింపు కొనసాగింది. దారి పొడవున భక్తులు అమ్మవారికి పూజలు జరిపారు. ఆలయ కమిటీ తరుపున చామన ప్రసాద్, గ్రంధి ఏడుకొండలు, అచ్యుత శ్రీనివాస్‌రావు, చామన సూర్యచంద్రరావు, శిరిగినీడి సత్యనారాయణ, నార్ని మాణిక్యాలరావు, చిక్కాల రాఘవేంద్ర, యూత్ సభ్యులు పర్యవేక్షించారు.

వచ్చేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే

- రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు
- కొమరవరంలో గడప గడపకు మన ప్రభుత్వం



కొమరవరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు టౌన్: రాష్ట్రంలో మళ్లీ వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, ముఖ్యమంత్రి జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం సాయంత్రం తణుకు రూరల్ మండలం కొమరవరం గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు, గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు అమలు చేసిన పాలనకు మధ్య తేడాను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని చెప్పారు. రాష్ట్రంలో పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి గడప వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో 11 శాతం ఉన్న పేదరికం నేడు సంక్షేమ పథకాలు కారణంగా 6 శాతానికి తగ్గిందన్నారు. రాష్ట్రంలో నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలు, విద్యార్థుల భవిష్యత్ కోసం ఇంగ్లీష్ మీడియం, పౌష్టికాహారం వంటి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో ఒక సభ్యుడిగా మారిపోరాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని, మీ బిడ్డలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అందజేస్తున్నారని తెలిపారు. కొమరవరం గ్రామంలో గత టీడీపీ ప్రభుత్వం రూ. 4 కోట్ల మాత్రమే ఖర్చు చేయగా, జగన్ పాలనలోని 4 ఏళ్లలో కొమరవరం గ్రామంలో రూ. 42 కోట్లను వివిధ సంక్షేమ పథకాల రూపంలో అందించామన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు పేదల పిల్లలకు ఇంగ్లీష్ మీడియం అవసరం లేదని ఆందోళన చేశారని తెలిపారు. గతంలో రాష్ట్రంలో లోకేష్ రాష్ట్రాన్ని మొత్తం దోచేస్తున్నాడని పవన్ కళ్యాన్ వివరించాడని, అయితే ఇప్పుడు ఇద్దరూ కలసి జగన్ ఓడించాలనే కుట్రతో ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ప్రతిపక్షాల తీరును ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. గ్రామంలో ఇంకా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి 90 రోజుల్లో కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. వారందరికీ పథకాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, గ్రామ సర్పంచ్ కరిబండి రాజేష్, సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్ బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, తహసిల్దార్ పీఎన్‌డీ ప్రసాద్, ఎంపీడీవో కే కిరణ్‌కుమార్, గ్రామ కార్యదర్శి చిష్టి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజలు ఐక్యంగా ఉండాలి

ఇరగవరం: మండలంలోని రేలంగి గ్రామంలో బుధవారం శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం జరిగింది. తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గల వారిగా మండల కమిటిలను ప్రకటించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ శెట్టిబలిజలు అందరు ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు దొమ్మేటి సుధాకర్, జెడ్పీటీసీ పంపన అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా వైద్యశిబిరం

తణుకు: పట్టణంలోని పాత పోస్టుఆఫీసు వీధిలోని జేకే ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ దేవరకొండ అశోక్‌కుమార్ పాల్గొని వైద్యపరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ఉచిత బీపీ, సుగర్ పరీక్షలతో పాటు ఉచితం ఈసీజీ పరీక్షలు చేస్తారని వెల్లడించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
వేల్పూరు బ్రాంచి (02808), ప.గో.జిల్లా
ఇ-వేలం వాయిదా ప్రకటన
తేది.23.09.2023న "సాక్షి దినపత్రిక, తాడేపల్లిగూడెం డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రచురించబడిన ఆస్తి ఇ-వేలంకు సంబంధించిన "ఋణగ్రహీత : శ్రీ దాసరి వీర వెంకట సత్యనారాయణ, తండ్రి : నాగేశ్వర రావు, గారికి చెందిన స్థిరాస్తి ఇ-వేలం తేది.25-10-2023 న జరగవలసి, వాయిదా వడిన ఇ-వేలం తేదీ 02-11-2023 న జరుపబడునని తెలియపరుస్తున్నాము. నియమ నిబంధనలు మరియు సమయములు ఇంతకు పూర్వము నోటీసులో తెలిపిన ప్రకారం వేలం జరుపబడును. మరిన్ని వివరములకు సంప్రదించండి : 91002 97031, 94901 72735, 99129 54666, 94936 92262.
తేది : 25.10.2023 సం/- అధీకృత అధికారి

IN FOND MEMORY OF OUR BELOVED MOTHER



Smt. PATTA ANNAMMA
Bhimavaram
Eternal Rest : 26-10-1981
Virtual Prayer Meeting

స్ఫూర్తిదాయకుడు వంకా సత్యం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో మాజీ ఎమ్మెల్యే వంకా సత్యం విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న మంత్రి కారుమూరి, ఎమ్మెల్సీ రవీంద్రనాథ్ తదితరులు

తణుకు అర్బన్: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే వంకా సత్యనారాయణ (సత్యం) జీవనశైలి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. బుధవారం వంక సత్యం వర్ధంతి సందర్భంగా తణుకు బ్యాంక్ కాలనీలో స్వాతంత్ర్య సమరయోధుల ఉద్యానవనంలో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి కారుమూరి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వంకా సత్యం ఉమ్మడి గోదావరి జిల్లాకు ఎన్నో వనరులు తీసుకువచ్చారని, స్వాతంత్రోద్యమ పోరాటంలో శాంతియుతంగా ఆయన పోరాడిన తీరు హర్షించదగినదన్నారు. తన ప్రాంత ప్రజానీకానికి మౌళిక వనరుల కల్పన కోసం ఆయన ఎంతో శ్రమించారని గుర్తుచేశారు. అనంతరం జోహార్ వంక సత్యం అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో వంకా సత్యం తనయులు, ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్, డాక్టర్ వంక రామదాసు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బల తమ్మయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, సీపీఐ జిల్లా కార్యాదర్శి కోనాల భీమారావు, వంకా సత్యం కుటుంబసభ్యులు, కమ్యూనిస్ట్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

మహనీయుడు వంకా సత్యనారాయణ

తణుకు టౌన్: సమాజంలో అట్టడుగు ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం స్వాతంత్ర్య సమర యోధుడు వంక సత్యనారాయణ జీవితాంతం పాటుపడ్డారని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు చెప్పారు. స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఎమ్మెల్యే వంక సత్యనారాయణ 5వ వర్ధంతి సందర్భంగా తణుకులోని వంక సత్యనారాయణ సురాజ్య భవన్‌లో నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ వంక వెంకట రామదాసు, వంక మోహనరావు, కోడలు మాజీ మున్సిపల్ చైర్మన్ వంక రాజకుమారి, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు బూసి వినీత, సీపీఎం జిల్లా కార్యదర్శి బలరాం, విశ్లేషకులు డీవీవీఎస్ వర్మ, సికిలే పుష్పకుమారి పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
తాడేపల్లిగూడెం: 90102 23729, 90100 68395, 63097 62918
తణుకు: 90108 43311, 90100 51493
Office mail : tpgadvt@gmail.com